# బైబిలు ప్రకారమైన బాప్తిస్మం

క్రొత్త నిబంధనలోని గొప్ప అంశాలలో బాప్తిస్మము ఒకటి. "బాప్తిస్మము" అనే పదం ఆయా రూపాలతో కలిపి, క్రొత్త నిబంధనలో, ఒక వంద పర్యాయములకు మించి ప్రస్తావించబడింది. అయినా, మత ప్రపంచంలో ఈ అంశం మీద ఎక్కువ చర్చ ఉంది. దాన్ని గురించి బైబిలు నిజంగా ఏమి చెప్తుతుంది?

## బాప్తిస్మమనగానేమి?

బాప్తిస్మమును గూర్చిన మన పఠనం, "బాప్తిస్మమనగానేమి?" అనే ప్రశ్నతో ప్రారంభం కావాలి. అంటే బాప్తిస్మంలో, ఏ కార్యం జరగాలి: ముంచడమా, చిలకరించడమా, లేక కుమ్మరించడమా? ఈ మూడు కార్యాల్లో "బాప్తిస్మమనే" పదానికి ఏదైనా అర్థమేనా? అనేక సంవత్సరాలుగా యిది వివాదాత్మకమైన అంశమైయింది, కాని క్రొత్త నిబంధన వ్రాయబడిన దినాల్లో అటువంటిది ఏమీ ఉన్నట్టు కన్పించదు. అనేక వివాదాలు వచ్చాయి, వాటిని గూర్చి లేఖనాల్లో ప్రస్తావించబడ్డాయి; కాని "బాప్తిస్మము పొందు" అనే దాని అర్థాన్ని గురించి మాత్రం ఎలాటి వివాదం వచ్చిన సూచన కూడా కన్పించదు.

### పదాలచే నిర్వచింపబడింది

"బాప్తిస్మమిచ్చు" అనే పదం గ్రీకులోనుండి శబ్ద మార్పిడివలన తెలుగులోనికి తేబడింది. దీని ప్రాథమికమైన అర్థం "ముంచడం," గ్రీకు పదాలను నిర్వచించే గ్రీకు నిఘంటువుకు వెళ్లడంవలన ఈ వాస్తవాన్ని మనం నేర్చుకోవచ్చు. (ఇంగ్లీషు లేక తెలుగు నిఘంటువునకు వెళ్లడం ద్వారా మొదటి శతాబ్దంలో "బాప్తిస్మమిచ్చు లేక పొందు" అనే గ్రీకు పద భావాన్ని మనం నేర్చుకోలేం. ఆంగ్ల లేక తెలుగు నిఘంటువులు నేడు సాధారణంగా అంగీకారంలో ఉండే విధానంలోనే నిర్వచిస్తాయి కాని, మొదటి శతాబ్దంలో ఉపయోగించిన గ్రీకు పద భావాన్ననుసరించి కాదు.)

"చిలకరింపు" అనే భావానికి ఒక గ్రీకు పదం ఉంది; ఆంగ్ల రూపంలో అది *rantize.* అలాగే, "కుమ్మరించు" అనే అర్థమిచ్చే గ్రీకు పదం ఉంది, అది *cheo*. లేవీ. 14:15, 16ల్లో సెప్టూజంట్ తర్జుమాలో ఈ మూడు పదాలు ఉపయోగించబడ్డాయి.

యాజకుడు నూనెలో కొంచెము తన అరచేతిలో **పోసికోవాలి**. అతడు తన కుడిచేతి వ్రేలు ఆ నూనెలో **ముంచాలి**. అప్పుడతడు ఆ నూనెను **చిలకరించాలి**. ఈ వచనాలలో ఈ మూడు పదాలున్నాయి, "ముంచు" అని తర్జుమా చేయబడిన మూలమునుండి "baptize" అనే పదాన్ని మనం పొందాం. 2 రాజులు 5:14లో సహితం నయమాను తన్ను తాను ముంచుకోవలసిందిగా చెప్పబడినప్పుడు యిదే వాస్తవం కన్పిస్తుంది. "బాప్‌టైజ్" అనే పదానికి అపొస్తలుల దినాల్లో సాధారణమైన గ్రహింపు ఉన్నట్టు గోచరిస్తుంది గనుక అప్పటిలో దాని భావాన్ని గూర్చి వితర్కం లేకుండ పోయింది. గ్రీకు భాషను గూర్చి ఏమియు ఎరుగని వ్యక్తి కూడా బైబిలు తీసికొని బాప్తిస్మం ప్రస్తావించబడిన లేఖన భాగాలను తీసికొని బాప్తిస్మమంటే ఏమైయుందో నేర్చుకోగలడు.

**పరిస్థితులచే నిర్వచించబడింది**

ఆయా లేఖన భాగాలు చదువుతూ ఉండగా, బాప్తిస్మము కొరకై ఎన్నిక చేసికొన్న స్థలం ఎల్లవేళల ఒక నదిగాని, లేక "నీళ్లు విస్తారముగా" ఉన్న చోటుగాని అయ్యున్నట్టు మనం నేర్చుకుంటాం (మత్తయి 3:6; యోహాను 3:23). ఆ కార్యము కొరకైన సిద్ధపాటుతో లెమ్మని బాప్తిస్మం పొందక ముందు సౌలు చెప్పబడ్డాడు (అపొ. 22:16). ఐతియొపీయుడైన నోబుల్‌మన్ విషయంలో, బాప్తిస్మానికి ముందు సువార్తికుడును బాప్తిస్మం పొందే వ్యక్తియు – వారిద్దరు నీళ్లలోనికి దిగారు (అపొ. 8:38). వారిద్దరు నీళ్లలో ఉన్నప్పుడు బాప్తిస్మం జరిగింది.

మొదటి శతాబ్దంలో దైవ ప్రేరేపితులైన మనుష్యులు తప్పక వివేకముగలవారై ఉన్నారు, వారి కార్యాలు కూడా వివేకముగలవై ఉన్నాయి. చిలకరించినా లేక కుమ్మరించినా వారు వివేకంగా ప్రవర్తించి యుండేవారు కారు. నీళ్లయొద్దకు పోకుండా లేక దిగకుండా చిలకరింపో లేక కుమ్మరింపో వారికి తేలికగా ఉండియుండేదే. వాస్తవానికి, బాప్తిస్మమనేది కేవలం చిలకరింపే అయ్యున్నట్టయితే, అట్టివారి కార్యాలకు ఏ కారణ ముండేది కాదు. దీనికి భిన్నంగా, ముంచడమే వీటన్నిటికి జవాబిస్తుంది. బాప్తిస్మమనేది ముంచడంతో కూడినదై ఉన్నట్టయితే, "విస్తారమైన నీళ్లు" ఉన్న చోటును ఎన్నిక చేసికొనడం సువార్తికుడును బాప్తిస్మం పొందే వ్యక్తియు నీళ్లలోనికి దిగడం బహు సహజమైన కార్యమైయుంటుంది. ఈ మనుష్యులు వివేకముగా కార్యం జరిగించారని మనం తలంచ వలసియున్నందున, ముంచడమే ఆ కాలంలో వ్యక్తిగతమైన బాధ్యతయై ఉన్నట్టు మనం తార్కికమైన తీర్మానానికి వస్తాం.

**పోలికలచే నిర్వచింపబడింది**

క్రొత్త నిబంధనలో, బాప్తిస్మానికి సంబంధించిన కొన్ని స్వల్పమైన సూచనలు చేయ బడ్డాయి. అవి దాని స్వభావాన్ని గూర్చిన వాస్తవాలను తెలియజేస్తాయి. అలాటి పోలికలను ఉపయోగించడంలో, రచయిత బాప్తిస్మాన్ని నిర్వచింపబూనుకోలేదు. అయినా, దాన్ని గూర్చి అతడు తెలియపరచిన వాస్తవాలనే యథార్థంగా అనుసరించాడు.

బాప్తిస్మము నీటిమూలమైన జన్మయని ప్రభువు పలికారు (యోహాను 3:5).

చిలకరింపుకు, జన్మకు ఏ పోలికా లేదు. "మృతులలోనుండి లేచుటలో ఆదిసంభూతుడని" ప్రభువు పిలువబడినందున (కొలస్సీ. 1:18), ఆయన పునరుత్థానము జన్మతో పోల్చబడి నందున, నీటి సమాధినుండి మనము లేపబడడం ఆయన పునరుత్థానానికి సాదృశ్యమై యుండి అదే విధంగా జన్మకు పోలికయైయుంటుంది.

"నిర్మలమైన ఉదకముతో స్నానముచేసిన శరీరములు గలవారము" అని హెబ్రీ రచయిత సూచించినప్పుడు, అది తప్పక బాప్తిస్మాన్ని సూచించుతుంది (హెబ్రీ. 10:22). చిలకరింపు శరీరాన్ని స్నానం చేసినట్టు చేయదు. అది "శరీరమాలిన్యము తీసివేయుట కాదు గాని ... దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే"యని పేతురు అభయమిచ్చాడు (1 పేతురు 3:21). బాప్తిస్మము శరీరమాలిన్యాన్ని తీసివేయుటకు కాదని హెచ్చరించవలసిన అవసరాన్ని పేతురు చూచాడు. వాస్తవంగా, అలాటి భావం కలుగుతుందేమోయని అతడు భయపడినట్టున్నాడు. కొన్ని నీటి బిందువులు తలమీద చిలకరించి, దాన్ని బాప్తిస్మంగా భావించే పరిస్థితియైతే ఇలాటి హెచ్చరిక అవసరం వచ్చి యుండేది కాదు. ఇవి, యింకా ఈలాటి పోలికలు బాప్తిస్మం ముంచడమేయని స్థిరంగా సూచిస్తున్నాయి.

### ప్రత్యక్ష సాక్ష్యముచే నిర్వచింపబడింది

ఏది బాప్తిస్మమైయుందో స్పష్టంగా ప్రకటించే కొన్ని ప్రతిపాదనలను మనం యిప్పుడు చూద్దాం. బాప్తిస్మమందు మనము "ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి" (రోమా 6:4) అని పౌలు అన్నాడు. "బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై, ... ఆయనను మృతులలోనుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వాసముంచుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి" అని అతడు కొలస్సీ. 2:12లో వ్రాశాడు.

ముంచడంలో ఏమి జరుగుతుందో ఒక ప్రతిపాదనను రూపొందించ ప్రయత్నించి నట్లయితే, పాతిపెట్టబడి లేపబడ్డామనే దానికంటే స్పష్టంగా అతడు చెప్పలేడు. కొద్ది నీటి తుంపరలు నెత్తిమీద చిలకరింపబడిన వ్యక్తి, తాను క్రీస్తుతో పాతిపెట్టబడి ఆయనతో లేపబడ్డానని చెప్పగలడా? దీన్ని యథార్థంగా అతడు చెప్పలేడు.

## బాప్తిస్మం ఎవరు పొందవచ్చు?

బాప్తిస్మం ఎవరు పొందవచ్చు? ఇది ప్రాముఖ్యమైన ప్రశ్న. సరియైన జవాబు అవసరం.

### ముందుగా అత్యవసరమైన వాటిని కలిగియుండాలి

లేఖనాల్లో ప్రత్యేకంగా చూపబడిన సిద్ధపాటు దశలను గమనించడంవల్ల, బాప్తిస్మం పొందడానికి తగిన వ్యక్తి ఎవరైయుంటారో మనం నేర్చుకోగలం. ఘనత్వముగల తన ఉత్తరువులో ప్రభువైన యేసు బాప్తిస్మాన్ని ఆజ్ఞాపించాడు. ఆ ఉత్తరువును గూర్చిన మత్తయి రికార్డు ప్రకారం, బాప్తిస్మానికి ముందు ఉపదేశం జరగాలి. మార్కు రికార్డు ప్రకారం

బాప్తిస్మానికి ముందు విశ్వాసం వస్తుంది. లూకా రికార్డు ప్రకారం, మారుమనస్సు బోధయొక్క భాగమైయుంటుంది (మత్తయి 28:19, 20; మార్కు 16:15, 16; లూకా 24:46, 47). పెంతెకొస్తు దినాన, బాప్తిస్మానికి ముందు మారుమనస్సు పొందాలని పేతురు తెలిపాడు (అపో. 2:38). అందువలన, ఉపదేశింపబడకుండ, విశ్వసింపకుండ, తన పాపముల విషయమై మారుమనస్సు పొందకుండ, ప్రభువు ఆజ్ఞాపించిన రీతిగా ఒకడు బాప్తిస్మము పొందలేడు. శిశువు సువార్త బోధింపబడలేడు గనుక విశ్వసించలేడు, మారుమనస్సు పొందలేడు. గనుక, శిశువు ప్రభువు ఆజ్ఞ ప్రకారం బాప్తిస్మం పొందలేడు. "శిశు బాప్తిస్మాన్ని" అనుసరించడం అధికారం లేని కార్యాన్ని జరపడమే అవుతుంది. అయితే ప్రభువుకు "సర్వాధికారముంది" (మత్తయి 28:18). చిన్న పిల్లల లేక "శిశు బాప్తిస్మం" జరుగుతున్నంత కాలం, విశ్వాసుల బాప్తిస్మం అత్యల్పంగా చేయబడుతుంది. విశ్వాసుల బాప్తిస్మం మాత్రమే ప్రభువు ఆజ్ఞననుసరించి జరిగేది!

### "శిశు బాప్తిస్మం" ఆచరణలో లేదు

ఘనమైన ఉత్తరువును అపొస్తలులు వెంబడించుతూ సువార్త ప్రకటించిన రికార్డు అపొస్తలుల కార్య గ్రంథమందు ఉంది. క్రీస్తు ప్రభువు అధికారం క్రింద వారు శ్రమించుతూ, ఘనమైన ఉత్తరువులో తమపై మోపబడిన భారాన్ని వారు మోస్తూ వెళ్లుతున్నారు. అయితే వారు శిశు బాప్తిస్మమిచ్చినట్టు కొందరు నొక్కి చెప్పబూనారు. అది వాస్తవమైతే, వారు క్రీస్తు ప్రభువు అధికారాన్ని అధిగమించారన్న మాట. పైగా, వారు శిశు బాప్తిస్మాన్ని యిచ్చి ఉన్నట్టయితే, ఆలాటి ఆచరణ విషయంలో అపొస్తలుల కార్య గ్రంథం మౌనం వహించింది, విశ్వాసులే బాప్తిస్మం పొందినట్టు ప్రస్తావించబడింది (అపొ. 2:37–41; 8:12), కాని, శిశు బాప్తిస్మాన్ని గూర్చి ఏ ప్రస్తావనా చేయలేదు.

బైబిలు సంబంధమైన అనేక సంఘటనలలో శిశువులు ప్రస్తావించబడ్డారు. ఉదాహరణకు ఫరో యొక్క రాజాజ్ఞ మరియు శిశువులను ఆశీర్వదించడం అనే సంఘటనలు ఉన్నాయి, కాని బాప్తిస్మం యొక్క సందర్భంలో శిశువులు ప్రస్తావించబడనే లేదు. పాత నిబంధనలో, శిశువులు సున్నతి పొందాలని దేవుడు ఆజ్ఞాపించాడు–ఈ ఆచరణ విషయమై మాటి మాటికి ప్రస్తావించబడింది. దీనికి భిన్నంగా, క్రొత్త నిబంధనలో, శిశువులకు బాప్తిస్మమివ్వాలనే దేవుని ఆజ్ఞ ఎక్కడా లేదు – అలాటి ఆచరణను గూర్చి అపొస్తలుల మాదిరిని మనం ఎక్కడా కనుగొనలేం.

"శిశు బాప్తిస్మాన్ని" గూర్చి చెప్పేవారు, ఇంటివారు బాప్తిస్మం పొందిన సంఘటనలను రుజువులుగా చూపుతారు. కొర్నేలీ, క్రిస్పు, ఫిలిప్పీ చెరసాల నాయకుడు, లూదియ అనేవారి యింటివారిని వారు సూచిస్తారు. ఇంటివారు అనేదానిలో శిశువులు ఉండాలని వారు చెప్పుతారు, కాని అది అవసరంలేని ఊహయే. శిశువులు లేని యింటివారు ఎందరైనా ఉండవచ్చు. ఈ భావనను బట్టి వారు తమ తీర్మానానికి రావాలంటే చాలా ఊహలు ఊహించుతూ ఉండాలి.

ఉదాహరణకు, లూదియా సంఘటననే తీసికొందాం. "శిశు బాప్తిస్మం" పట్ల వాదించే వారు లూదియ వివాహితురాలని, ఆమెకు పిల్లలున్నారని, ఆ పిల్లల్లో కొందరు శిశువులని,

తుయతైరానుండి ఫిలిప్పీకి ఆమె వ్యాపార పర్యటనలో వారు ఆమెతో కూడా ఉన్నారని ఊహించవలసియుంటుంది! అలాటి ఊహ వరుసపై ఏ ఆచరణ కూడా స్థిరంగా ఆధారపడి ఉండదు. ముందుగా మనం ప్రస్తావించిన యితరుల సంఘటనల్లో, ఆ యింటివారిలో చిన్న పిల్లలు లేరని చెప్పడానికి అవకాశం తప్పక కన్పిస్తుంది. కొర్నేలీ యింటివారు "దేవునికి భయపడినవారు" (అపో. 10:2). క్రిస్పు ఇంటివారు "విశ్వసించినవారు" (అపో. 18:8) చెరసాల నాయకుని యింటివారు "విశ్వసించినవారు" (అపో. 16:34). శిశువులు దేవునికి భయపడగలవారుకారు, వారు విశ్వసింపగలవారు కూడా కారు. అందువలన, ఆ కుటుంబాలలో శిశువులు చేర్చబడి ఉండే వీలులేదు.

### "శిశు బాప్తిస్మం" అర్థరహితమైనది

శిశువు పాపరహితుడని క్రీస్తు ప్రభువు బోధించాడు (మత్తయి 18:3). మార్పు పొందడంలో మనం "పసిపిల్లల వంటివారమై" యుండాలని ఆయన బోధించారు. బాప్తిస్మం యొక్క ఉద్దేశం పాపక్షమాపణ గనుక (అపో. 2:38), శిశువులు లేఖనాను సారంగా బాప్తిస్మం పొందడం అసాధ్యం. టెర్టూలియన్‌వంటి రచయితలు శిశువులు పాపరహితులని వాదాడినా శిశువులు జన్మ పాపంవలన దోషులైయుంటారనే దాని ఆధారం మీద సంవత్సరాల తరబడి "శిశు బాప్తిస్మం" ఆచరించబడుతుంది. సంఘ ఆరంభం తరువాత రెండు శతాబ్దాలవరకు, ఆ ఆచారం పట్ల వాదించినవారు ఎవరూ లేరు సరిగదా, కనీసం దాన్ని ప్రస్తావించిన వారు కూడా లేరు. పైగా, క్రొత్త నిబంధన ఉపదేశం శిశు బాప్తిస్మం అంగీకారయోగ్యం కాదని చెప్తుంది

పెడోబాప్టిస్ట్స్ (శిశు బాప్తిస్మమిచ్చేవారు) జన్మ పాపము శిశు బాప్తిస్మానికి కారణమనే భావనను క్రమేణా వదలి వేశారు. అది అలా నిలిచియుండగా, "శిశు బాప్తిస్మం" అర్థంకాని లేక తార్కిక జ్ఞానంగాని లేనిదిగా నిలిచిపోయింది. బాప్తిస్మమనేది దేవునికి విధేయత కనుపరచే ఒక దివ్యమైన కార్యమైయుంది.

## బాప్తిస్మము అవసరమేనా?

"తండ్రియొక్కయు, కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామమున" బాప్తిస్మమియ్యవలసిందిగా ప్రభువు తన శిష్యులకు ఆజ్ఞాపించాడు (మత్తయి 28:19). తప్పక, దేవత్వంలోని ముగ్గురు వ్యక్తులతో కూడిన నామంలో జరిగించే కార్యం ప్రాముఖ్యమైన ప్రణాళిక కలిగినదైయుండాలి. బాప్తిస్మం యొక్క ప్రణాళిక ఏమి? అది దేనికొరకు? అనేకులు దాన్ని "ఇచ్ఛా పూర్వకమైన ఆచరణ" అని అన్నారు. దానికి భిన్నంగా, దాని ప్రణాళిక లేక నమూనా యొక్క స్వభావమెలాంటిదంటే, సరిగా బాప్తిస్మం పొందని వాడెవ్వడూ క్రైస్తవుడయ్యే వీలే లేనిదిగా ఉంది.

### అది రక్షణలో ఒక షరత్తయి ఉంది

క్రైస్తవుడవ్వడానికి బాప్తిస్మం అవసరం ఎందుకంటే, రక్షణ యొక్క షరత్తుగా బాప్తిస్మాన్ని

ప్రభువైన యేసు పేర్కొన్నాడు (మార్కు 16:16). రక్షణకు ముందు బాప్తిస్మం పెట్టబడింది. అది విశ్వాసంతో జత చేయబడింది. బాప్తిస్మమొకటే షరత్తు కాదు, అది ఒక్కటే అతి ప్రముఖమైన షరత్తు కాదు; కాని రక్షణ సంకల్పంలో అది ఒక షరత్తయి ఉన్నది. ఆకాశము భూమియు గతించినా, ప్రభువైన యేసు మాటలలో ఏదియు తప్పిపోదు. ప్రభువు సొంత మాటలను ఆలోచించిన పిమ్మట, "నమ్మి బాప్తిస్మము పొంద నిరాకరించువాడు రక్షింపబడును" అని చెప్ప ఎవడు తెగించగలడు? "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడునని" ప్రభువైన యేసు చెప్పాడు.

### అది పాపక్షమాపణ కొరకు

**క్రైస్తవుడవ్వడానికి బాప్తిస్మం అవసరం ఎందుకంటే, బాప్తిస్మము పాపక్షమాపణ కొరకని క్రొత్త నిబంధన బోధిస్తుంది** (అపో. 2:38). ఆత్మ తనకు వాక్ శక్తిని అనుగ్రహించినకొలది, దైవ ప్రేరేపితుడగు అపొస్తలుడైన సీమోను పేతురు పలికిన ప్రతిపాదన అది. "మేమేమి చేతుమని?" అడిగిన ప్రశ్నకు బదులుగా ఆ ప్రతిపాదన చేయబడింది. సువార్త సందేశం యొక్క శక్తివంతమైన ప్రసంగంచేత పేతురు మూడువేల మందిని ఒప్పించి, దోషులని తేల్చాడు. విశ్వసించిన జన సమూహంతో అతడిలా అన్నాడు, "మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము మీలో ప్రతివాడును యేసుక్రీస్తు నామమున బాప్తిస్మం పొందుడి; ..."

ఈ లేఖన భాగంలో మారుమనస్సు, బాప్తిస్మము అనేవి జత చేయబడ్డాయి. ఆ రెండు కలిసి పాపక్షమాపణ కొరకు అని చెప్పబడ్డాయి. మారుమనస్సు దేనికొరకో, బాప్తిస్మం కూడా దానికొరకే. అపొస్తలుల కార్యాల్లోనివారు పాపక్షమాపణ పొందారు గనుక బాప్తిస్మం పొందారనిన్నీ, పాప క్షమాపణ పొందినందున వారు మారుమనస్సు పొందారని కొందరు వాదిస్తారు కాని అందులో అర్థంలేదు! మారుమనస్సు తరువాత పాపక్షమాపణ వస్తే, బాప్తిస్మం తరువాతనే పాపక్షమాపణ వస్తుంది. "పాపక్షమాపణ" అనే అదే రకమైన వచనం లేక ప్రయోగం మత్తయి 26:28లో ఉంది. క్రీస్తు రక్తము పాపక్షమాపణ నిమిత్తము చిందింపబడింది. తప్పక, పాపములు ముందుగానే క్షమించ బడ్డాయి గనుక క్రీస్తు రక్తం చిందింపబడింది అని ఎవడూ వాదించడు. మనకు పాపక్షమాపణను ఆర్జించడానికిగాను ఆయన తన రక్తాన్ని చిందించాడు. పాపులు పాపక్షమాపణ పొందడానికిగాను బాప్తిస్మం పొందవలసినవారైయున్నారు.

### అది మనలను రక్షించును

**బాప్తిస్మము యిప్పుడు మనలను రక్షించునని క్రొత్త నిబంధన బోధిస్తున్నందున, బాప్తిస్మం పొందడం అవసరం** (1 పేతురు 3:21). మరల పేతురు యొక్క మాటలను ఆలోచించుదాం. బాప్తిస్మము మనలను రక్షించును! యేసు మనలను రక్షించును అనే భావంతో అది మనలను రక్షించదనుకో; బాప్తిస్మము మనకు రక్షకుడుకాదు. అయినా, అది మనలను రక్షిస్తుంది ఎందుకంటే, రక్షణ ఆరోపింపబడిన మూలములలో అది

ఒకటైయుంది. రక్షణను అనుభవించడానికిగాను రక్షకుడు పేర్కొనిన షరత్తులలో అది ఒకటైయున్నందున (దానికి మనుష్యుడు లోబడాలి) దానిని మనుష్యుడు అంగీకరించాలి. బాప్తిస్మం మనలను రక్షించదని ఈ లేఖన భాగాన్ని వివరించడానికి అనేకులు పూనుకున్నారు గాని, అది మనలను రక్షిస్తుందని పేతురు మాత్రం చెప్పాడు! బాప్తిస్మం మనలను రక్షించదనే నిర్ణయానికి రావడానికి పేతురు మాటలను ఒకడు "వివరింప" పూనుకున్నప్పుడు, అతని "వివరణ" ఆ ప్రతిపాదనను కాదనడమే ఔతుంది.

## అది మనలను క్రీస్తులో నిలుపుతోంది

**క్రైస్తవుడు కావడానికి బాప్తిస్మం పొందడం అవసరం ఎందుకంటే బాప్తిస్మం మనలను క్రీస్తులో నిలుపుతుందని క్రొత్త నిబంధన బోధిస్తుంది** (రోమా 6:3, 4). మనం క్రీస్తు లోనికి బాప్తిస్మం పొందినప్పుడు, క్రీస్తును మనం ధరించుకున్నవారమౌతాం (గలతీ. 3:27), క్రీస్తునందు మనము నూతన సృష్టిగా చేయబడతాం (2 కొరింథీ. 5:17). క్రీస్తునందు విమోచన ఉంది (ఎఫెసీ. 1:7). క్రీస్తులో నిత్య జీవముంది (1 యోహాను 5:11). వాస్తవంగా, ఆత్మ సంబంధమైన దీవెనలన్నీ క్రీస్తులోనే ఉన్నాయి (ఎఫెసీ. 1:3). లోకము దుష్టుని ఆధీనంలో ఉండగా (1 యోహాను 5:19), క్రైస్తవుడు క్రీస్తులో ఉన్నాడు. క్రీస్తులో ఒకని నిలిపే కార్యము బాప్తిస్మమే.

## అది పాపములను కడిగివేస్తుంది

**క్రైస్తవుడు కావాలంటే బాప్తిస్మం పొందడం అవసరం ఎందుకంటే బాప్తిస్మము మన పాపములు కడిగివేయబడుటతో జత చేయబడిందని క్రొత్త నిబంధన బోధిస్తుంది** (అపొ. 22:16). ఈ కడిగివేయడాన్ని గూర్చి యితర లేఖనాలు బోధిస్తున్నాయి (ఎఫెసీ. 5:26; హెబ్రీ. 10:22; తీతు 3:5). "బాప్తిస్మముపొంది నీ పాపములను కడిగివేసికొనుమని" సౌలు చెప్పబడ్డాడు (అపొ. 22:16). అతడు "ఏమి చేయాలో" అది చెప్పబడుతుందని ప్రభువు సౌలుకు దమస్కు మార్గంలో తెలియజేశాడు (అపొ. 9:6). బాప్తిస్మము పొంది తన పాపాలను కడిగివేసికొమ్మని అతడు తెలుపబడ్డాడు.

నీళ్లు పాపాలను కడిగివేస్తాయని వారు నమ్మలేరట అందువలన పాపాలు కడిగివేయ బడడానికి బాప్తిస్మానికి ఉన్న సంబంధానికి అనేకులు ఆక్షేపణ తెలుపుతారు. ఏది యెలాగున్నా, అపొ. 22:16 నీళ్లు పాపాలను కడిగి వేస్తాయని చెప్పలేదు సుమీ. వాస్తవానికి, పాపాలు కడిగివేసేది ఏదీ అనే విషయాన్ని అది తెలుపలేదు. అయితే అవి ఎప్పుడు కడిగివేయబడతాయనే వాస్తవాన్ని అది తెలుపుతుంది. యేసుక్రీస్తు రక్తంవలన మనం మన పాపాలనుండి కడిగివేయబడ్డామని యోహాను ప్రకటించాడు (ప్రకటన 1:5). మన పాపాలను ఏది కడిగివేస్తుందో ఈ లేఖనం తెలుపుతుంది కాని, ఎప్పుడు అనే దాన్ని యిది తెలుపదు. అపొ. 22:16ను ప్రకటన 1:5ను మనం ఒకచోట పెట్టినప్పుడు, ఏది (క్రీస్తు రక్తం) ఎప్పుడు (బాప్తిస్మం పొందేటప్పుడు) అనే సంగతులు విశదమౌతాయి. అక్షరార్థంగా రక్తం పాపాలను కడిగివేయదనుకో, అక్షరార్థంగా క్రీస్తు రక్తాన్ని మనం

ఎలాగూ సంధించలేం. దేవుడు నియమించిన విధానం ద్వారా ఒక ప్రత్యేకమైన ఉద్దేశం కొరకు ఆత్మ సంబంధంగానే దాన్ని మనం చేరుకోవాలి.

### కృపచేత రక్షింపబడదానికి అది మనకు సాధ్యపరచుతోంది

క్రైస్తవుడు కావడానికి బాప్తిస్మం అవసరం ఎందుకంటే మనము కృపచేతనే రక్షింపబడ్డామని క్రొత్త నిబంధన బోధిస్తుంది (ఎఫెసీ. 2:5, 8, 9; తీతు 2:11). కృప ఏర్పాటు చేసిన చట్టాలతో ఏకీభవించనిదే ఏ వ్యక్తియు రక్షింపబడదు. "నోవహు యెహోవా దృష్టియందు కృప పొందినవాడాయెను" (ఆది. 6:8). దేవుని ఆజ్ఞలకు విధేయుడైనందున నోవహు కృపచేత మేలుపొందాడు. దేవుడు యెహోషువ చేతికి ఎరికో పట్టణాన్ని అప్పగించాడు (యెహోషువ 6:2), కాని దేవుడు సూచించిన షరత్తులను అతడు నెరవేర్చేవరకు, అతడు ఆ వరాన్ని పొందలేదు. మన దినాహారం కేవలం దేవుని కృపావరమే. అది దేవుని ఈవి. అయినా, ప్రకృతి సూత్రాలతో మనం ఏకీభవించకుంటే మనం ఆ ఆహారాన్ని పొందలేము. మనం కృపచేతనే రక్షింపబడ్డాం, కాని అవిధేయులను కృప రక్షింపనేరదు. బాప్తిస్మం రక్షణలో ఒక షరత్తుగా క్రీస్తు ప్రభువు ఆజ్ఞాపించినందున, కృపచేత మనం రక్షింపబడదానికి గాను మనం తప్పక బాప్తిస్మం పొంది తీరవలసిందే.

### విశ్వాసంచే రక్షింపబడదానికి అది మనకు అవకాశమిస్తుంది

చివరిగా, క్రైస్తవుడు కావడానికి బాప్తిస్మం పొందడం అవసరం ఎందుకంటే, మనం విశ్వాసంచేత రక్షింపబడ్డామని క్రొత్త నిబంధన బోధిస్తుంది. ప్రయోజనకరమైన విశ్వాసం పని చేసే విశ్వాసమే (గలతీ. 5:6). క్రియలు లేని మృత విశ్వాసంచేత మనం రక్షింపబడం (యాకోబు 2:26). క్రియల ద్వారా విశ్వాసం పరిపూర్ణం చేయబడుతుంది (యాకోబు 2:22). విధేయతతో జత చేయబడిన క్రియ బాప్తిస్మం అని మార్కు 16:16 తెలుపుతోంది: "నమ్మి బాప్తిస్మం పొందినవాడు రక్షింపబడును నమ్మని వానికి శిక్ష విధింపబడును" ఇది సత్యమైనందున, రక్షించే విశ్వాసం ఎట్టిదంటే, బాప్తిస్మం పొందేలా ఒక వ్యక్తిని నడిపించగలిగినంత బలమైన విశ్వాసమై యుంటుంది. విధేయత చూపినప్పుడే విశ్వాసం రక్షిస్తుంది.

## ముగింపు

"Baptize" అనే పదం యొక్క భావననుండియు, క్రొత్త నిబంధనలో కన్పించే ఉదాహరణలనుండియు, ప్రతిపాదనలనుండియు అనేక తీర్మానాలకు మనం చేరవచ్చు. బాప్తిస్మం పాతిపెట్టబడడమని, ముంచడమేనని యిచ్చే నిర్వచనంతో పౌలు యొక్క రచనలలోని పలు విధములైన పోలికలు పూర్ణంగా ఏకీభవిస్తున్నాయి. మారుమనస్సు పొందిన విశ్వాసులకు మాత్రమే వారి పాపములు క్షమింపబడునట్లును, వారు దేవుని కృపచే రక్షింపబడునట్లును బాప్తిస్మం యివ్వబడుతున్నట్టు మనం కనుగొన్నాం.

బాప్తిస్మము మనలను రక్షించి క్రీస్తులోనికి మనలను చేర్చును. మన విశ్వాసాన్ని

ఎరుకపరచే విధానంగా, బాప్తిస్మం అనేది దేవుని కృపయొక్క సాధనమైయుంది, ఎందుకంటే పాపాలు కడిగివేయబడే సమయమది. ఈ ఆలోచనలన్నిటినిబట్టి, మన రక్షణకు బాప్తిస్మం అవసరమని తేలుతుంది.

ఈ విధంగాను, ఈ కారణాన్ని బట్టియు నీవు బాప్తిస్మం పొందావా? ఇప్పుడు నీవు ఎందుకు తడవు చేస్తావు? లేచి బాప్తిస్మము పొంది నీ పాపములు కడిగివేసి కొనుము (అపొ. 22:16).

## ముఖ్యమైన మూడు జన్మలు

**సహజమైన జన్మ.** భౌతిక లోక ప్రవేశానికి సంబంధించిన జనన చట్టాన్ని దేవుడు ప్రకటించాడు. ఆరంభంలో ఆయన పలికిన గొప్ప, మార్పు చెందని చట్టం, ప్రతి ఒక్కటి దాని జాతి ప్రకారం పుట్టాలనేదే. ఈ ఆజ్ఞ మానవ కుటుంబానికి సహా వర్తిస్తుంది. అందువలన ప్రతి రకము అద్భుతంగానే ఆరంభమై ప్రకృతి సిద్ధంగా చట్టాన్ని బట్టి కొనసాగవలసియుంది. దీన్ని అద్భుత సంబంధమైనది అనక సహజ సిద్ధమైనదనే అంటాం, అయినా ఈ ప్రక్రియకంటే ఏ అద్భుతమును అంత ఆశ్చర్యకరమైనదై ఉండదు.

**క్రొత్త జన్మ.** తన రాజ్యములోనికి ప్రవేశించే మార్గము క్రొత్త జన్మయేనని క్రీస్తు ప్రభువు ప్రకటించాడు. నీకొదేముతో చేసిన సంభాషణలో, క్రొత్త జన్మ ఆవశ్యకతను ప్రభువు నొక్కి చెప్పాడు (యోహాను 3:1–5). యూదుల అధికారిగా నీకొదేము – శరీర సంబంధమైన, భౌతికమైన జన్మ మీదనే ఎక్కువ నమ్మిక పెట్టియుండడానికిని, దానిపై లభ్యమయ్యే ప్రయోజనాలమీద లక్ష్యముంచడానికిని మనస్సు కలిగియుండేవాడు. ఒకడు క్రొత్తగా జన్మించాలని ప్రభువు అన్నప్పుడు, అతడు భౌతిక జన్మను గురించి యోచించి యుండవచ్చు. తాను మాట్లాడుతున్న మరుజన్మ భౌతికమయింది కాదని, అది నీటి మూలముగాను ఆత్మ మూలముగాను అయ్యే జన్మయని ప్రభువు అభయమిచ్చాడు.

క్రీస్తు భాష యొక్క అర్థాన్ని మనం ఎలా తీర్మానించగలం? ఏ విధమైన విశేష రూపాన్ని ఉపయోగింపకుండ రక్షణయొక్క షరత్తులను తెలియజేసిన క్రీస్తు ప్రభువుయొక్క మహత్తర ఉత్తరువు వద్దకు వెళ్లవచ్చు. "నమ్మి బాప్తిస్మం పొందినవాడు రక్షింపబడును" అని ఆయన తెలియజేశాడు (మార్కు 16:16). యోహాను 3:5పై దైవ ప్రేరేపితమైన వ్యాఖ్యానాన్ని అది మనకు యిస్తుంది. ఉదాహరణలను చూడడానికి, దైవ ప్రేరేపితులైన మనుష్యుల పైవిచారణ క్రింద జరిగిన మార్పులకు అపొస్తలుల కార్య గ్రంథానికి మనం వెళ్లవచ్చు. మాదిరిని కనుపరచే సంఘటన అపొ. 2లో దాఖలు చేయబడింది. ఆ దినమున రక్షింపబడినవారు క్రొత్తగా జన్మించారనుకో. వారేమి చేశారు? వారు పేతురు చేసిన ప్రసంగాన్ని విన్నారు, దానియందు విశ్వసించారు, తమ పాపముల విషయమై వారు మారుమనస్సు పొందారు, పాపక్షమాపణ కొరకు వారు బాప్తిస్మం పొందారు. ఇలాగు చేయడం వలన వారు తిరిగి జన్మించారు, నీటి మూలముగాను ఆత్మ మూలముగాను

జన్మించారు. ఒక వ్యక్తి క్రొత్తగా జన్మించడానికిగాను ఈ ఆజ్ఞలను దైవ ప్రేరేపితమైన ఉదాహరణలను, అనుసరించవలసియుంటుంది: (1) క్రొత్త నిబంధన ద్వారా మాట్లాడే ఆత్మయొక్క సందేశాన్ని విని, (2) ఆత్మయొక్క సాక్ష్యమునందు విశ్వసించి, (3) మారుమనస్సు పొందాలనే ఆత్మ హెచ్చరికకు లోబడి, (4) పాపక్షమాపణ నిమిత్తము ఆత్మ యొక్క ఆజ్ఞచే నడిపింపబడి నీటియందు బాప్తిస్మము పొందాలి. ఈ కార్యాలను అతడు నెరవేర్చి నట్లయితే, అప్పుడు అతడు నీటి మూలముగాను ఆత్మ మూలముగాను జన్మించిన వాడౌతాడు. అప్పుడతడు క్రీస్తు రాజ్యపు పౌరుడైయుంటాడు.

**మానవాతీతమైన జన్మ.** క్రీస్తు "మృతులలోనుండి లేచుటలో ఆదిసంభూతుడు" (కొలస్సీ. 1:18). సమాధిలోనుండి పునరుత్థానుడవ్వడం జన్మగా పిలువబడింది. (క్రీస్తు మృతులలోనుండి పునరుత్థానుడవ్వడం మరణంనుండి జన్మించడంగా చెప్పినట్లయితే, నీటి బాప్తిస్మమునుండి లేపబడడం నీటి జన్మగా ఎలా పిలువబడుతుందో చూడడం మనకు సులభంగా ఉంటుంది.)

ఈ మూడు జన్మలలో ప్రతి ఒక్కటి ఒక వ్యక్తిని నూతన జీవిత ఆరంభానికి ఎలా పరిచయం చేస్తుందో చూడడం లేక గమనించడం ఎంతో శ్రద్ధను కలిగిస్తుంది. శరీరాన్ని క్షయాదీన దాస్యమునుండి విడిపించడాన్ని మానవాతీత జన్మయని అంటారు. సమాధియనే అంధకారపు చెరనుండి విడిపించేది ఈ జన్మ. అందువల్ల అక్షయమైన, మహిమాయుక్తమైన దేహం కలుగుతుంది.